ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 24 | మార్చి | 2024
పేజీలు 7

## ఉద్యమ స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్



యువతరానికి మార్గదర్శి : బాగం భగత్‌సింగ్‌కు ఘన నివాళి

3 లో

# ఖమ్మంపై వీడని ఉత్కంఠ

-కాంగ్రెస్ అధిష్టానం తర్జన, భర్జన
-బిజెపిలోనూ అదే తీరు
-పోటీపై తేల్చని వామపక్షాలు



ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం పార్లమెంటు స్థానం ఎప్పటి లాగానే రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి చర్చకు దారి తీసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 పార్లమెంటు నియోజక వర్గాలకు సంబంధించి అభ్యర్థులను ప్రకటిస్తున్నా ఖమ్మం పై మాత్రం ఉత్కంఠ వీడడం లేదు. అధికార కాంగ్రెస్‌లోనే కాదు మిగిలిన పార్టీలోను ఇదే పరిస్థితి. ఇది చాలదన్నట్లు టిడిపి, వైకాపాలు కూడా పోటీ చేస్తాయన్న ప్రచారం ఇప్పుడు జోరుగా సాగుతుంది. కాంగ్రెస్‌కు సంబంధించి రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు కుటుంబ సభ్యులు పోటీకి దిగడం, ఇందులో ఎవరికి టికెట్ వస్తుందన్న చర్చ రోజు రోజుకు తీవ్రమవుతుంది. సోషల్ మీడియాలో టికెట్ ఆశిస్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబ సభ్యులకు అనుకూలంగా విస్తృత ప్రచారం జరుగుతుంది. పోటా పోటీగా జరుగుతున్న ఈ ప్రచారం కాంగ్రెస్ పార్టీలో విస్తృత చర్చకు దారి తీస్తుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం సీటును ఆశిస్తున్నారు. ఈ ముగ్గురు వారి వారి స్థాయిల్లో కాంగ్రెస్ అధిష్టానం వద్ద టికెట్ సాధించేందుకు ఒత్తిడి తీసుకువస్తున్నారు.

మిగతా 2లో..

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ



-కేజ్రీవాల్ అరెస్టుపై వామపక్షాల నిరసన
-విపక్షాలపై దాడే మోడీ లక్ష్యమన్న నేతలు

ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని ప్రశ్నించే వారిని, విపక్ష నేతలను మోడీ లక్ష్యంగా ఎంచుకుని పని చేస్తున్నారని వామపక్షాల నేతలు ఆరోపించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్‌లో శనివారం నిరసన, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకే విపక్షాలపై మోడీ దాడి చేస్తున్నారని

మిగతా 2లో..

## నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు..!




-1/70 చట్టానికి తిలోదకాలు
-ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లేకుండా రిజిస్ట్రేషన్
-చలానా పేరుతో భారీగా దోపిడీ

ప్రజాపక్షం/ఖమ్మం : వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ల పర్వం కొనసాగుతుంది. ప్రతి గ్రామంలో రిజిస్ట్రేషన్‌ల కోసం కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు దళారులను ఏర్పాటు చేసుకొని సరికొత్త దందాకు తెరలేపారు. నిరక్షరాస్యులను ఆసరాగా చేసుకొని చలానాల పేరుతో భారీగా దోపిడి జరుగుతుంది. ఏజెన్సీలో 170 యాక్ట్ అమలులో ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి ఫ్యామిటీ మెంబర్ సర్టిఫికెట్ లేకుండానే ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్ చేయాలంటే ఎలాంటి నిబంధనలను ప్రక్కనెట్టి వారసత్వాల పేరుతో ఫ్యామిలీ

మిగతా 2లో..

# ఖమ్మంపై వీడని ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

ఈ ముగ్గురిలో ఎవరికి అవకాశం దక్కుతుంది లేదంటే బయటి వ్యక్తులకు అవకాశం కల్పిస్తారా అన్నది తేలేలా లేదు. నామినేషన్ల గడువు వరకైనా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటిస్తారా అన్నది ఇప్పుడు చాలా మంది మదిని తొలుస్తున్న ప్రశ్న. ఖమ్మం పార్లమెంటుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎక్కువ మంది బయటి వ్యక్తులకు అవకాశం కల్పించింది. నాటి తేళ్ల లక్ష్మి కాంతమ్మ మొదలు నిన్న మొన్నటి రేణుకాచౌదరి వరకు ఎక్కువ మంది బయట నుంచి ప్రాతినిథ్యం వహించిన వారే. ఈ దఫా కూడా అదే కథ పునరావృతం అవుతుందా లేదంటే పైన పేర్కొన్న ముగ్గురిలో ఒకరికి అవకాశం కల్పిస్తారా అన్నది తేలాల్సి ఉంది. బయటి వ్యక్తులకు అవకాశం కల్పిస్తే జెట్టి కుసుమకుమార్ పేరు వినపడుతుండగా ఈ ముగ్గురు కాకుండా స్థానికులకు అవకాశం కల్పిస్తే వంకాయలపాటి రాజా పేరు వినపడుతుంది. బిఆర్ఎస్ ఇప్పటికే సిట్టింగ్ ఎంపి నామ నాగేశ్వరరావుకు తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించింది. బిజెపిలో సైతం ఖమ్మం స్థానానికి సంబంధించి ఉత్కంఠ కొనసాగుతుంది. జలగం వెంకట్రావు బిజెపిలో చేరగానే ఆయనకు ఖమ్మం స్థానం దక్కుతుందని అందరూ భావించారు. అనూహ్యంగా ఖమ్మం స్థానాన్ని బిజెపి అభ్యర్థిని వెల్లడించకుండా పెండింగ్‌లో పెట్టింది. అవసరమైతే టిడిపికి అవకాశం కల్పించాలని బిజెపి భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. స్థానిక బిజెపి నాయకులు వెంకట్రావును వ్యతిరేకిస్తున్నారన్న ప్రచారం కూడా జరుగుతుంది. కాంగ్రెస్‌కు స్థానిక టిడిపి నేతలు మద్దతుగా ఉండడం కాంగ్రెస్ అభ్యర్థిని బట్టి బిఆర్ఎస్‌కు కూడా టిడిపి కార్యకర్తలు మద్దతునిచ్చే అవకాశం నేపథ్యంలో బిజెపి టిడిపిని బరిలో దించేందుకు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. సైకిల్ గుర్తు పోటీలో ఉంటే ఖమ్మం స్థానం పరిస్థితి మరో రకంగా ఉంటుంది. సోషల్ మీడియాలో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా ఖమ్మం పార్లమెంటు నుంచి పోటీ చేసే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. 2014లో వైసిపి ఖమ్మం స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ దఫా కూడా బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలన్న ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నియోజక వర్గ పరిధిలో బలమైన క్యాడర్ కలిగి ఉన్న వామపక్షాలు పోటీపై ఇంత వరకు ఎటు తేల్చలేదు. సిపిఐ కాంగ్రెస్ పొత్తులో భాగంగా ఐదు సీట్లను ప్రతిపాదించి ఏదో ఒక స్థానాన్ని ఇవ్వాలని కోరుతుంది. పొత్తు కుదరని పక్షంలో సిపిఐ నిర్ణయం ఏమిటన్నది ఇంకా పూర్తిగా వెల్లడించ లేదు. పొత్తు లేకున్నా పోటీ చేస్తారా లేక కాంగ్రెస్‌తో సర్దుబాటు కొనసాగిస్తారా అన్నది తేల్చాల్సి ఉంది. సిపిఎం రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇతిమిద్దంగా పార్టీ నిర్ణయం ఇంకా ప్రకటితం కాలేదు. అన్ని పార్టీలు ఖమ్మం స్థానానికి సంబంధించి వేచి చూసే ధోరణి అవలంభించడంతో బిఆర్ఎస్ మినహా ఏ పార్టీ ఎవరిని బరిలోకి దించనుందన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతుంది.

# నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు..!

(మొదటిపేజీ తరువాయి)





మెంబర్ సర్టిఫికెట్లు లేకుండానే భారీగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. గిరిజన గ్రామాల్లో నిరక్షరాస్యులను టార్గెట్‌గా చేసి మీ ఇళ్ళు రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే మీకు ఇబ్బంది ఎదురవుతుందని తప్పకుండా మీరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లోన్ వస్తుందని ఒక సరికొత్త ప్రచారాన్ని చేస్తున్నారు. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని ఏన్కూరు, వైరా, కొణిజర్ల మండలాల్లో ఏజెంట్లు గ్రామాల్లో ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్‌కు తెర లేపారు. చలానా అయ్యే ఖర్చు కంటే 8 రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. గడిచిన రెండు, మూడు నెలల వ్యవధిలో వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజెన్సీకి సంబంధించి 170 అమలులో ఉన్న ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా సమాచారం. జిల్లా రిజిస్ట్రార్‌కు వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న 170 యాక్ట్‌లోని రిజిస్ట్రేషన్ల గురించి సమాచారం ఉందా లేదా అని అంటే కొంతమంది రిజిస్ట్రార్‌కి చెప్పే రిజిస్ట్రేషన్ చేస్తున్నామని ఆరోపణలు పలువురు నోటు నుంచి వినపడుతున్నాయి. వాస్తవానికి జిల్లా రిజిస్ట్రార్ ఇలాంటి వాటికి అనుమతులు ఇవ్వరు. ఒకవేళ ఏజెన్సీలో రిజిస్ట్రేషన్ చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతులు లేదా జిల్లా రిజిస్ట్రార్ అనుమతులు తప్పకుండా తీసుకోవాలి. ఇప్పటివరకు గత మూడు నెలలుగా జరిగిన 170 యాక్ట్‌లో అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో చేసిన రిజిస్ట్రేషన్‌లు ఎన్ని జరిగినవి ఏ విధంగా చేశారు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఉన్నాయా అనేవి బయటికి తీసి వాటిని పరిశీలిస్తే వాస్తవాలు బయటికి వస్తాయి. జిల్లా కలెక్టర్ సారు వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్‌ల పర్వం చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా చేసిన రిజిస్ట్రేషన్‌లో పెద్ద ఎత్తున వెలుగులోకి వస్తాయి. ఇప్పటికే వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఖాళీ ప్లాట్‌లో ఇళ్ళు లేకుండానే పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్‌లు చేశారని ఆరోపణలు లేకపోలేదు. వైరా రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్‌ల దళారి దందాపై డాక్యుమెంట్ రైటర్లు కొందరు కొన్ని గ్రామాల్లో దళారులను ఏర్పాటు చేసుకొని సరికొత్త దందాకు తెర లేపుతున్నారు. రిజిస్ట్రేషన్లపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ

(మొదటిపేజీ తరువాయి)



ఈడి, సిబిఐ ద్వారా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అవినీతి లేదా అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను రాజకీయ సంస్థలుగా మార్చి బిజెపి అనుకూల చర్యలు తీసుకునేవిధంగా మోడీ ప్రోత్సహిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం సిబిఐ, ఈడి ముసుగులో విపక్ష నేతలపై దాడి చేస్తుందన్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ దాడి జరుగుతుంది తప్ప అవినీతి వెలికి తీసేందుకు కాదని శ్రీకాంత్ ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్కరినైనా అరెస్టు చేశారా అని కోటాను కోట్ల డబ్బును గుత్తేదారులు, కార్పొరేట్ సంస్థల నుంచి తీసుకున్న ప్రభుత్వం బిజెపి నేతలను మాత్రం విస్మరిస్తుందన్నారు. ఇప్పుడు నేతలను వదిలి విపక్ష ముఖ్యమంత్రులపై ఈడి, సిబిఐలను వదిలిందని భవిష్యత్తులో ఏవిపక్ష నాయకున్ని బిజెపి ప్రభుత్వం బయట తిరగనివ్వబోదన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియంతను మించిన మోడీ తన దుశ్చర్యలతో నాల్గవ సారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా విపక్ష నేతలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేజ్రీవాల్‌ను తక్షణం విడుదల చేయకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని వామపక్ష నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ నాయకులు పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి , మేకల శ్రీనివాసరావు, దొండపాటి రమేష్, పగడాల మల్లేష్, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, శ్రావణ్, లక్ష్మణ్, సిపిఎం నాయకులు రమేష్, మీరా, ఆవుల వెంకటేశ్వర్లు, రామయ్య, మలీదు నాగేశ్వరరావు, సివై పుల్లయ్య, శిరోమణి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది పని వేళలు పాటించాలి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : అధికారులు, సిబ్బంది కార్యాలయ పని వేళలు పాటించాలని, విధుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వివిధ శాఖల కార్యాలయాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. సిబ్బంది గైర్హాజరుకు అధికారుల ముందస్తు అనుమతి పొందాలని అనుమతి లేనిది గైర్హాజరైతే శాఖపర చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యాలయం లోపల పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమూది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి

ప్రజాపక్షం/భద్రాచలం : చర్ల సరిహద్దు ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిజాపూర్ జిల్లాలో శనివారం చోటు చేసుకున్న ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం. బిజాపూర్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో లొంగిపోవాలంటూ హెచ్చరించినప్పటికీ మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు.. దీంతో ఆత్మరక్షణ కోసం భద్రతా బలగాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య సుమారు రెండు గంటల పాటు హోరా హోరీన కాల్పుల మోత మోగింది. ఈ దాడిలో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. అడవుల్లోనికి జారుకున్న వారి కోసం బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.

## 27న కుర్నవల్లిలో ఆంజనేయస్వామి, బొడ్రాళ్ల ప్రతిష్టా మహోత్సవం



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీశ్రీశ్రీ వేంకటాచలపతి స్వామి వారి దేవాలయంలో ఆంజనేయస్వామి ప్రతిష్ట, శ్రీ అభయాంజనేయస్వామి, విఘ్నేశ్వర స్వామి వార్ల నాభిశిలలు(బొడ్రాళ్ల) ప్రతిష్ట మహోత్సవాలను ఈనెల 27న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 25వ తేదీ నుండి ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 27న ఉదయం 9.45 గంటలకు వేలాది మంది భక్తుల నడుమ బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరుగనున్నట్లు అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం, తీర్థ ప్రసాదాల వియోగం ఉంటుందని అన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో భక్తులందరూ పాల్గొని విజయవంతంగా చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోని మీటింగ్‌హాల్‌లో శనివారం సర్వసభ్యసమావేశం ఎంపిపి గోసు మధు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి గోసు మధు మాట్లాడుతు ఎండాకాలం వచ్చినందున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి ఏగ్రామంలో మంచినీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందో గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామల్లో పంచాయతీ కార్యదర్శులతోపాటు ప్రత్యేక అధికారులు కూడా దీనిపై దృష్టిసారించాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి ప్రసంగంతోనే ముగించారు. ఈకార్యక్రమంలో ఎంపిడీఓ ఏ శోభారాణి , ఎంపిటిసిలు , అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనీఖీ చేయాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రతీ వాహనంను క్షుణ్ణంగా తనీఖీ చేయాలని పాలేరు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్.వేణుమనోహోర్ అన్నారు. మండలం లోని జిల్లా సరిహద్దు గ్రామమైన పైనంపల్లి చెక్‌పోస్టు వద్ద శనివారం ఆకస్మికంగా తనీఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ను ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా చూడాలని అన్నారు. చెక్‌పోస్టు ల నుంచి ఏ ఒక్క వాహనం కూడ తప్పించుకోకుండా ప్రతీ వాహనం ను ఆపి తనీఖీలు చేపట్టాలని అన్నారు. అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్





**-యువతరానికి మార్గదర్శి : బాగం**
**-భగత్‌సింగ్‌కు ఘన నివాళి**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** నూనూగు మీసాల ప్రాయంలో ఉరి తాడును ముద్దాడిన భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తొమ్మిదేళ్ల స్వాతంత్ర్య పోరాటంతోనే శతాబ్దాల కీర్తిని సొంతం చేసుకున్న భగత్ సింగ్ అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికైనా మరువలేని మహోన్నత ఉద్యమ నేత అన్నారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ 14 ఏళ్ల ప్రాయంలో స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టిన భగత్‌సింగ్ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారన్నారు. యుక్త వయస్సులోనే ఆయన ఇచ్చిన సందేశం స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపును, రూపును తీసుకొచ్చిందన్నారు. సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీజీ నిలుపుదల చేయడాన్ని అప్పుడే భగత్‌సింగ్ నిరసించారని సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో లాలా లజపతిరాయ్ పై దాడిని నిరసిస్తూ బ్రిటిష్ పార్లమెంటుపై బాంబులు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. నవజీవన్ భారత్ సభ అనే ఒక మిలిటెంట్ సంఘాన్ని స్థాపించి యువత స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిచేలా ఆకర్షించారన్నారు. ఇప్పుడు సమాజంలోని కొన్ని వికృత రూపాలను ఆనాడే భగత్‌సింగ్ ప్రజలకు తెలియజేప్పారన్నారు. కుల, మతాలు సంపన్నుల సృష్టేనన్న భగత్‌సింగ్ కుల, మతాలకు అతీతంగా సమసమాజ నిర్మాణం సాగించాలని పిలుపునిచ్చారు. కొద్ది నిమిషాల్లో తమ ప్రాణాలు పోతున్నాయని తెలిసినా అత్యంత ధైర్యంగా దేశభక్తిని వెల్లడించిన భగత్‌సింగ్ 23 ఏళ్ల చిరుప్రాయంలోనే ఉరి తాడును ముద్దాడరన్నారు. ప్రస్తుతం కులోన్మాదం, ఆర్థిక ఉన్మాదం ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. కుల ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా లేదంటే రిటైల్, టోకుగా కొనుగోలు చేసి అధికారాన్ని చేపట్టాలని కొన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా,శింగు నర్సింహారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మినారాయణ, పోటు పూర్ణచందర్‌రావు, మద్దోజు శ్రావణ్, ఉపేందర్, శ్రీనాథ్‌రెడ్డి, మహేష్, చందులాల్, నాగులమీరా, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌కు నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భగత్‌సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకుని రైతు సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కు నివాళులర్పించారు.ఈ సం దర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ భగత్‌సింగ్ స్ఫూర్తితో రైతాంగ పోరాటాలు కొనసాగించాలన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతుందని ప్రజల కనీస సమస్యల గురించి ఆలోచించే స్థితిలో లేదన్నారు. వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టివేసి కార్పొరేట్ల సేవలో మోడీ ప్రభుత్వం మునిగి తేలుతుందన్నారు. వామపక్ష రైతు సంఘాల నేతలు పాత బస్టాండ్ సమీపంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు దొండపాటి రమేష్, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వరరావు, మలీదు నాగేశ్వరరావు, మీరా పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాల కోసం ఉద్యమించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భగత్‌సింగ్ ఆశయాల సాధన కో సం ఉద్యమించాలని డీవైఎఫ్ఐ పాలేరు డివిజన్ నాయకులు రాసా ల నవీన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రావెళ్ల భవన్ లో శనివారం భగత్‌సింగ్ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు...భగత్‌సింగ్ చివర వరకు ప్రజా ఉద్యమాల కోసం పాటుపడినట్లు పేర్కొన్నారు. నేటి పాలకులు యువత ను నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. యువత కు ఉపాధి అవకాశాలు, నిరుద్యోగులకు భృతి వెంటనే ఇవ్వకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి భాస్కర్, తిరపతిరావు, నాగేశ్వరరావు, రామారావు, పి. నాగేశ్వరరావు, మురళీ, రచ్చా నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ఉక్కుపాదం



**- దొంగతనాల కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు**
**- విలేకరుల సమావేశంలో సిఐ మధు వెల్లడి**

**ప్రజాపక్షం/ మధిర :** మధిర సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణపై ఉక్కుపాదం మోపుతామని సిఐ మధు వెల్లడించారు. శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర పట్టణంలో ఇటీవల జరిగిన దొంగతనాల నేపథ్యంలో విచారణను వేగవంతం చేశామని తెలిపారు. ఈ నెల 13న అంబేద్కర్ సెంటర్‌లోని ప్రభంజన మెడికల్ షాపులో జరిగిన దొంగతనం, మోటార్ సైకిళ్ల దొంగతనం కేసుల్లో ప్రధాన నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. కేసుల దర్యాప్తులో భాగంగా శనివారం మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తన సిబ్బందితో నందిగామ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా మోటార్‌సైకిల్ వెళ్తున్న ఇద్దరి వ్యక్తులను పట్టుకుని విచారణ చేయగా విజయవాడ సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ 5వ పరిధిలోని దుర్గాపురం గ్రామం నందు రెండు వారాల క్రితం మోటార్ సైకిల్‌ను దొంగలించి తీసుకువచ్చాయమని, ఈ మోటార్‌సైకిల్ నందిగామలో అమ్మేందుకు వెళ్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. అలాగే అంబేద్కర్ సెంటర్‌లోని ప్రభంజన మెడికల్ షాప్‌లోని దొంగతనం కేసులో ప్రధాన నిందితులైన మధిర పట్టణం బంజారాకాలనీ చెందిన ఎస్‌కె.జహాంగీర్, ఎస్సీకాలనీకి చెందిన పోకల ప్రవీణ్‌లు సుమారు రూ.30వేలు నగదును దొంగలించినట్లు తెలిపారని, అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి రూ.22,500, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపర్చినట్లు సిఐ తెలిపారు. దొంగతనాల నివారణకు పోలీస్‌శాఖ పటిష్ట చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. దుకాణాదారులు, ప్రతిఒక్కరూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలను నివారించవచ్చునన్నారు. దొంగతనం జరిగిన అతితక్కువ సమయంలోనే ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్న టౌన్‌ఎస్ఐ సంధ్యను సిఐ అభినందించారు. ఈసమావేశంలో టౌన్ ఎస్ఐ సంధ్య, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిటిపిఎస్‌లో భద్రత వారోత్సవాలు



**ప్రజాపక్షం/పినపాకః** బీటీపీఎస్‌లో భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (హైదరాబాద్) బి. రాజగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బిటిపిఎస్ కర్మాగారంలో అమలవుతున్న భద్రత ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రత అనేది ఉద్యోగుల జీవన విధానం కావాలని సూ చించారు. కార్యక్రమంలో పాల్గొన్న బిటి పిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతకు సంస్థ అధిక ప్రాధాన్యతిస్తుందని పేర్కొన్నారు. జీరో యాక్సిడెంట్ లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు.అనంతరం భద్రత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, స్లోగన్ రైటింగ్, కార్టూన్ పోటీల్లోనే విజేతులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డిఈ ఆనంద ప్రసాద్, కర్మాగార సూపరెండెంట్ ఇంజనీర్లు రమణమూర్తి, పార్వతి, రమేష్ బాబు, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బాబురావు, విజిలెన్స్ డిఎస్పి రమేష్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# దెందుకూరులో పొట్టేల పందాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ అమ్మవారి జాతర సందర్భంగా గ్రామరాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన పొట్టేల పందాలను సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ ప్రారంభించారు. ఈ పందాల్లో మొదటి బహుమతి రూ.15,116, రెండవ బహుమతి రూ.10,116, మూడవ బహుమతి రూ.5,116 గెలుపొందిన వారికి ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అంకమ్మ మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆశీస్సులు కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని గ్రామరాశిఉత్సవ కమిటీ వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పందెంరాయుళ్లు పాల్గొన్నారు.

## ఉద్యోగులు రాజకీయ జోక్యం చేసుకుంటే చర్యలు



**ప్రజాపక్షం/కల్లూరుః** ఉద్యోగులు రాజకీయ జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవని మండల ఎన్నికల అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ప్రభు త్వం ద్వారా వేతనం, గౌరవ వేతనం తీసుకుని ప్రతి ఉద్యోగి రాజకీయ జోక్యం చేసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆశ, అంగన్వాడి, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్ లు, డీలర్లు గౌరవ వేతనం తీసుకునేవారు ప్రభుత్వ వేతనాలు తీసుకునేవారు సెల్‌ఫోన్ వాట్సాప్ లో రాజకీయ వార్తలు సెండ్ చేసిన టైప్ చేసి పెట్టిన ఆధారాలు దొరికితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడ్ అమలులో ఉన్నందున రాజకీయంలోరాజకీయంలో పాల్గొన్నట్లు ఫోటోలు వచ్చిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. పలు ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ వేతనాలు, గౌరవ వేతనాలు తీసుకుంటూ రాజకీయ జోక్యం చేసుకున్నట్లు ఆధారాలు దొరికితే ఎలాంటి వారినైనా వదిలేది లేదని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ స్ఫూర్తితో

# పోరాటాలకు సిద్ధం కావాలి



**మోడీని గద్దె దించేందుకు యువత కార్మోన్ముఖులు కావాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**
**సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అమరుల వర్ధంతి**

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** పరాయిపాలన నుంచి దేశాన్ని విముక్తి చేయడంకోసం తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించిన సర్ధార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాల స్ఫూర్తితో యువకులు, విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలిని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సర్ధార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ సాంమ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్ చూపిన మార్గంలో యువకులు ముందుకుసాగుతూ పాలకులదోపిడి విధానాలపై బలమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో దేశపాలకులు యువత భవితవ్వాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. లక్షలాది మంది ఉన్నత చదువులు చదివి రోడ్ల వెంట తిరుగుతున్నప్పటికి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. అనునిత్యం ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న యువతరం పెడ దోరణులవైపు పయనించకుండా నూతన సమాజం కోసం పోరాడాలని కోరారు. మోడీ నేతృత్వంలోని ఎన్‌డీఏ పాలనలో మతోన్మాధం హెచ్చుమీరుతోందని, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నారని, దేశ సంపదను తెగనమ్ముకుంటున్నారని అన్నారు. ఈ పరిస్థితిలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపిని గద్దెదింపేందుకు యువకులు, విద్యార్థులు కార్మోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, ఉల్లోజు వెంకట్, షాహీన్, విజయలక్ష్మి, భాగ్యలక్షిమ, సోమయ్య, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాలలో కూడలి ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రయాణికులు, బాటసారులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కల్లూరు పట్టణంకు తమ అవసరాలు నిమిత్తం వచ్చినప్పుడు తాగునీరు వసతి లేనందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులను కార్యదర్శులను కోరుతున్నారు. బస్టాండ్ కూడలి ప్రాంతం లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. ఉదయం 11 గంటల నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల, చలివేంద్రం ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని కోరుతున్నారు. ఎండ తీవ్రత ఉన్నందున నిలువ నీడ లేక ప్రజలు ప్రయాణికులు ఎన్ఎస్పి డి ఈ కార్యాలయం ఎదురుగా, పాత బస్టాండ్, అంబేద్కర్ నగర్, కల్లూరు లోని ప్రధాన కేంద్రమైన అంబేద్కర్ బొమ్మ, ఎదురుగా నీడ పందిళ్లు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు బాటసారులు ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ముచ్చవరం, పేరువంచ, బత్తులపల్లి, కల్లూరు తదితర గ్రామాల ప్రజలుఎండల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నీడనిచ్చే చలువ పందిళ్లు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామ కార్యదర్శులను, ప్రత్యేక అధికారులను కోరుతున్నారు.

# శ్రీ చెన్నకేశవస్వామి తిరుకళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ మండల కేంద్రంలోని కొండపై వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి శ్రీ చెన్నకేశవ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా జరుగుతుంది. ఆలయ అర్చకులు కంచర్ల సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో స్వామి వార్లకు ఉదయం సుప్రభాత సేవ, మంగళ తోరణం, అర్చన, అష్టోత్తరం, తిరు కళ్యాణం, మంత్రపుష్పం, మంగళహారతి, తీర్థ గోష్టి, మధ్యాహ్నం మహా అన్నదానం జరుగుతుంది. అనంతరం గ్రామోత్సవం ఎంతో వైభవంగా జరగనుంది. ప్రాచీన పురాతన దేవాలయం కావడంతో ప్రతి సంవత్సరం హోలీ పండుగను పురస్కరించుకొని ఆలయంలో 10 రోజులు పాటు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి శ్రీ చెన్నకేశవస్వామిగా స్వామివారు పేరుగాంచారు. సుజాతనగర్ మండలంతోపాటు కొత్తగూడెం, జూలూరుపాడు, చంద్రుగొండ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్కడ బొమ్మల దుకాణాలు, మిఠాయి షాపులతో



తిరునాళ్ల తో ఆలయ ఆవరణమంతా విద్యుత్ దీపాలంకరణతో అందంగా ముస్తాబైంది. ప్రతి రోజు సుజాతనగర్ మండల కేంద్రంలో సందడిగా ఉంటుంది. ఆలయ కమిటీ వారు భక్తుల కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎంపిగా గెలిపిస్తే మళ్లీ అభివృద్ధి చేసి చూపిస్తా..

**ప్రజాపక్షం/భద్రాచలం :** తనకు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపిగా టిక్కెట్ ఇచ్చిందని, ఈ సారి కూడా తనను గెలిపిస్తే గతంలో మాదిరిగానే అభివృద్ధి చేసి చూపిస్తానని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2009లో సోనియమ్మ ఆశీస్సులతో ఎంపిగా గెలిచానని, ఆ సారీ కూడా సోనియమ్మ తనకు టిక్కెట్ కేటాయించారని చెప్పారు. ఆ రోజుల్లో తాను



సహాయ మంత్రిగా పనిచేసి పార్లమెంట్ నియోజకవర్గానికి సేవలు చేశానని, తన నిధుల నుండి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, ఆ నాటి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి భద్రాచలం రెండో వంతెనను తెచ్చినట్లు తెలిపారు. నిత్యం ప్రజల్లో అంటూ అభివృద్దే ధ్యేయంగా పనిచేశానని, ఈ సారి కూడా ప్రజలకు సేవ చేసుకునే అవకాశం వచ్చిందని, తనను ఎంపిగా మరో సారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బుడగం శ్రీనివాస్, చింతిర్యాల రవికుమార్, బోగాల శ్రీనివాసరెడ్డి, రంగాతో పాటు తదితరులున్నారు.

## శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణం వర్తకసంఘంలో వేంచేసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నందు శనివారం పురస్కరించుకుని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామి వారికి , ఉపాలయాలంలోని శ్రీ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కపిలవాయి జగన్మోహన్‌రావు, వెచ్చ శ్రీనివాసరావు, కేతేపల్లిరాజశేఖర్, పెరుమాళ్ళ సత్యనారాయణ, గుండేల సూర్యప్రకాశ్‌రావు, దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సెల్‌టవర్ నిర్మాణం ఆపివేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బంకు కాలనీలో జన నివాసాల మధ్య నిర్మాణం చేపడుతున్న సెల్‌టవర్‌ను ఆపివేయాలని జన నివాసాల మధ్యవద్దని దని నుండి వచ్చే రేడియేషన్ వలనప్రజలు ఇబ్బందులు పడతారని శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి ఆ ప్రాంతవాసులు వినతిపత్రం అందించారు. స్పందించిన సత్యప్రసాద్ అక్కడ నిర్మాణం కట్టకుండా ఆపేందుకు చేస్తానని వారితో తెలిపారు. అనంతరం నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణుకు నోటీసులు పంపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## గాడ్ ఆఫ్ హాజర్ అవార్డ్‌కు కానిస్టేబుల్ శ్రీనివాస్ ఎంపిక

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రంలోని పోలీస్ ఠాణాలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంద్రాతి శ్రీనివాసరావుకు పోలీస్ శాఖలు ఉత్తమ సేవలకు గాను తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయమూర్తి , జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా గాడ్ ఆఫ్ హానర్ ఉత్తమ సేవకు రివార్డను అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను స్థానిక ఎస్ఐ రతీష్ అభినందించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు జిల్లా న్యాయమూర్తికి జిల్లా ఎస్‌పికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

**ప్రజాపక్షం/కామేపల్లి:** భగత్‌సింగ్ స్ఫూర్తి తో పోరాటం చేయాలని, సమస్యలను సాధించుకోవాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్ అన్నారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామం లో భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 23 సంవత్సరాల వయస్సులో ప్రాణాలు కోల్పోయిన భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లను ఆదర్శంగా తీసుకొని యువత విద్యా, కాషాయికరణకు వ్యతిరేకంగా, ఉపాధి కోసం పోరాడాలని కోరారు.



## రాంబాబుని అభినందించిన మల్లిబాబు యాదవ్

**ప్రజాపక్షం/కామేపల్లి:** కామేపల్లి సొసైటీ నూతన వైస్ ఛైర్మన్‌గా ఎన్నుకోబడిన కామేపల్లి మండలంలోని పింజర మడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబాబును ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి శనివారం అభినందించారు. ఈసందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ రైతులకు నిష్పక్షపాతంగా, రాజకీయ పక్షపాతం లేకుండా పారదర్శకతతో సేవలు అందించాలని సూచించారు. దీనికి డిసిసిబి డైరెక్టర్‌గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కొమ్మినేపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహా నాయక్ పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల్లో వసతులపై అధికారులు దృష్టిసారించాలి



జిల్లా కలెక్టర్ వివి గౌతమ్




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభితో కలిసి ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలాజీ నగర్ యూపిహెచ్ కాలనీలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖానాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో మరుగుదొడ్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలకు వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే లోకేషన్‌లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు ఉండేలా, కేంద్రం వెలుపల వెలుతురు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్ స్వామి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, డిఇ ధరణి, రామకృష్ణ , అధికారులు తదితరులు ఉన్నారు.

# పది పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతమ్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పదో తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, తాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని తెలిపారు. విద్యార్థులతో పాటు సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి తనిఖీ తర్వాతనే అనుమతించాలని తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి. శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్ స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండాలి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన విధి విధానాల గురించి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందికి ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులందరూ నిబంధనలను పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్క అధికారి వారి శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళిని తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సివిజిల్ యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సివిజిల్ యాప్ ద్వారా చేసిన ఫిర్యాదులు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సంఘటనలు జరిగిన ఫోటోలు, వీడియోలతో సహా సి విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, మాస్టర్ ట్రైనీ కొండపల్లి శ్రీరాం, అసిస్టెంట్ మాస్టర్ ట్రైనీ మదన్‌గోపాల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి





అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికలపై సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఐఏఎస్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ మాట్లాడుతూ త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికలకు సెక్టార్ అధికారులకు పోలింగ్ కేంద్రాలను సమర్ధవంతంగా పరిశీలించి మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బల్డింగ్‌లకు రంగులు వేయించాలని నియోజకవర్గంలోని వైరా, ఏన్కూరు, కొణిజర్ల, కారేపల్లి, జూలురుపాడు, మండల రూట్ మ్యాప్‌లను కూడా పరిశీలించాలని తెలిపారు. సెక్టార్ అధికారులు ఎన్నికలకు సంసిద్ధం కావాలని, పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపాలిటీ కమీషనర్ వేణు, ఐదు మండలాల సెక్టార్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధి అవకాశాలపై పోరాడదాం



ప్రజాపక్షం/కారేపల్లి: 23 ఏళ్ల వయస్సులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలకై విద్యార్థి, యువకులు పోరాడాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి.రాకేష్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక కారేపల్లి మండల కేంద్రంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# నాగరిగరి ప్రీతంను కలిసిన మేదరి టోని



ప్రజాపక్షం/కారేపల్లి: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాగరిగరి ప్రీతంను హైదరాబాద్‌లోని వారి నివాసంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోని మర్యాదపూర్వకంగా కలిశారు.అలాగే వారి పుట్టినరోజు కావడంతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోని, యువ నాయకులు నవీన్‌నాయక్ పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో మండల అభివృద్ధి కార్యాలయం

ప్రజాపక్షం/కారేపల్లి: నిర్లక్ష్యపు నీడలో మండల అభివృద్ధి కార్యాలయం ఉంది. సింగరేణి మండల అభివృద్ధి కార్యాలయంలో 9.30 గంటల వరకు విద్యుత్ లైట్లు బంద్ సిబ్బంది బంద్ చేయకుండా సమయపాలన పాటించడం లేదు.

# ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు



ప్రజాపక్షం/కారేపల్లి: వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలంలో గల సీతారాంపురం గ్రామంలో మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మండల ఆయుర్వేద వైద్యురాలు తన్మయ్ గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేదంలో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వాతి, విద్య, శారద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభద్ర పాల్గొన్నారు.

# నాణ్యతలేని సిసి రోడ్ల నిర్మాణం



ప్రజాపక్షం/కారేపల్లి: ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం అని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు దుర్వినియోగం అవుతున్నాయని అవడానికి ఖమ్మం జిల్లా సింగరేని మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలోనే ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ ద్వారా గ్రామపంచాయతీకి మంజూరైన రూ.30లక్షల నిధులతో భాగ్యనగర్ తండాలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ శ్రీకారం చుట్టారు. ఈ పనులను సదరు కాంట్రాక్ట్ గురువారం సిసిరోడ్డు పనులు ప్రారంభించి రూ.5లక్షల వ్యయంతో 90 మీటర్ల రోడ్డు సాయంత్రానికి గుట్టుచప్పుడు కాకుండా వేశారు. ఉదయం పనులు ప్రారంభించే క్రమంలో స్థానికులు సిమెంటు, కంకర, డంపింవ దగ్గర వెళ్లగా లోకల్ వాగు ఇసుకను వాడుతుండటంతో స్థానిక యువకులు పనులను అడ్డుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా అధికారుల పర్యవేక్షణ లేకుండా పనులు చేయడం కాంట్రాక్టర్ దండుకుంటున్నారు. సదరు కాంట్రాక్టర్‌పై గతంలో ఫిర్యాదులు ఉన్నాయి. సదరు కాంట్రాక్టర్‌కు అధికార పార్టీనేతల అండదండల వల్లనే తమ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని, ఎక్కడ పనులు చేసినా ఈ రకమైన విమర్శలు ఉన్నాయని, స్థానిక ప్రజలు, యువకులు అనుకుంటున్నారు. ఒకవైపు ప్రభుత్వం ప్రజాపాలనతో ప్రజలకు చేరవవుతూ ఇందిరమ్మ రాజ్యం స్థాపించి అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తుంటే కాంట్రాక్టర్ల అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి తలవంపులు తెస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏటా లక్షల రూపాయల నిధులను కేటాయిస్తున్నా అధికార పార్టీ నాయకుల అండదండలతో పనులు చేజిక్కించుకున్న గుత్తేదారులు ఇష్టారీతిన రోడ్లు నిర్మించడంతో కోటి కోట్లు మట్టి పాలవుతున్నాయి. అయినా ఇంజనీర్ల పర్యవేక్షణలో వేయాల్సిన సిసి రోడ్లు అధికారుల ప్రమేయం లేకుండా కాంట్రాక్టర్ పనులు చేపట్టడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తండాలో జరుగుతున్న నాసిరకం పనుల వైపు సంబంధిత అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.